# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,20 డిశంబర్ 2023




## జగన్‌తోనే అభివృద్ధి - సంక్షేమం సాధ్యం
## గడపగడపకులో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



**టి.నరసాపురం,మేజర్ న్యూస్:** సంక్షేమం అభివృద్ధి జగన్ తోనే సాధ్యం అని పోలవరం శాసనసభ్యుడు తెల్లం బాలరాజు అన్నారు. కేతవరం గ్రామ పంచాయతీలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్,రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ నగర్ లో పంచాయతీ బోరు వేయడానికి, అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి 10 సెంట్లు స్థలం ఇచ్చిన దాత గంటా మనోహర్ రావును ఘనంగా సన్మానించి , డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.డాక్టర్ శ్రీనివాస రావు ఇంటి ముందు సిసి రోడ్డుకు, బర్రె వారి గూడెం కల్వర్టుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే వైఎస్ ఆర్ జలకళ పథకంలో బోర్లు వేస్తాము అన్నారు. అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం పరిశీలకులు వెజ్జు వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు,వైసిపి మండలం కన్వీనర్ శ్రీను రాజు, వైసిపి రైతు విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి మధు,సర్పంచ్ తడికలపూడి శివ మాధవి కిషోర్,ఎంపిటిసి బొడ్డపాటి రాంబాబు, వంటిపల్లి వెంకటేశ్వరరావు, వంటి పల్లి సుబ్రహ్మణ్యం బండి సుబ్బారావు, కన్నం సర్వేశ్వరరావు,కురసం నిరీక్షణ రావు, దారబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## నిష్పాక్షికంగా, జాగ్రత్తగా ఎన్నికల విధులు
## రీపోలింగ్‌కు అవకాశం ఇవ్వొద్దు

**పోలీసు అధికారులకు**
**జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సూచనలు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి నెలవారీ నేర సమీక్షను మంగళవారంఏలూరు, జంగారెడ్డి గూడెం, నూజివీడు పోలవరం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నిర్వహించారు.ఈ నేర సమీక్ష సమావేశము నకు ముఖ్యఅతిథిగా ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై జిల్లాలో గతంలో ఎలక్షన్ సందర్భంగానమోదు చేసిన వాటి వివరాలను గురించి వాటి స్థితిగతులను గురించి ప్రతి ఒక్క అధికారినిఅడిగి తెలుసుకున్నారు.ఫిర్యాదుల పరిష్కా రంలో ఇప్పటివరకు మూడో స్థానంలో ఉన్న ఏలూరు జిల్లా యంత్రాంగం మొదటి స్థానానికి వచ్చేలాగా ఫిర్యాదుదారులకుసహాయసహకారాలు అందించాలని కోరారు.ఈ మధ్యకాలంలో ఎలక్షన్ కమిషన్ వారు ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో కొన్ని ఆదేశాలను ఎలక్షన్ కమిషన్ వారు ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వివరించారు.ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగావారిఓటుహక్కును వినియోగిం చుకునే లాగా ప్రతి ఒక్కరు ఎన్నికల సందర్భంలో నిష్పక్షపాతంగా ఉద్యోగ నిర్వహణ చేయాలని కోరారు. రానున్న ఎన్నికలలో ఎలక్షన్ కమిషన్ వారు వృద్ధులు వికలాంగులు కొరకు ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే లాగా సరికొత్త విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్లు, వృద్ధులు వికలాంగులు కొరకు పోలింగ్ స్టేషన్ ని వారి ఇంటి వద్ద పోలింగ్ స్టేషన్లో జరిగే విషయాలను ఏ విధంగా నిర్వహిస్తారో వారి ఇంటి వద్ద కూడా అదే విధంగా నిర్వహిస్తారని వివరించారు. ఏలూరు జిల్లాలో ఎక్కడ రీపోలింగ్‌కి ఆస్కారం ఇవ్వకుండా పటిష్టమైనటువంటి చర్యలు తీసుకోవాలని, సార్వత్రిక ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలు అతి త్వరలో జరిగే అవకాశాలు ఉన్న కారణంగా ప్రతి ఒక్కరు అతి జాగ్రత్తతో విధి నిర్వహణ చేయాలని ఏ చిన్న పొరపాటు జరిగిన అది సంచలనంగా మారే అవకాశాలు ఎక్కువగాఉన్నాయనిజిల్లా కలెక్టర్ అన్నారుజిల్లా యంత్రాంగంద్వారాలీస్ యంత్రాం గానికి ఏదైనా సహాయ సహకారాలు కావలసిన యెడల జిల్లా ఎస్పీ ద్వారా తెలియచేసిన యెడల వెనువెంటనే సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.ఏలూరు జిల్లా జడ్జి, కృష్ణా జిల్లా జడ్జి తరచుగా వీడియో కాన్ఫరెన్స్ లను పోలీసు డిపార్ట్మెంట్ వారితో నిర్వహిస్తూ పెండింగ్లో ఉన్న వారంట్లు, ట్రైల్ కేసులు గురించి వారు దశ దిశ ను పోలీసు అధికారులకు కల్పిస్తున్నట్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు.ఈ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ నేర నియంత్రణ కొరకుతీసుకోవలసినచర్యలపై ప్రాధాన్య త క్రమంలోనిర్వహించవలసిన అంశాలు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలనికోరారు. తప్పిపోయిన బాలికల విషయాలలో త్వరితగతినఆధునికసాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించివారి యొక్క ఆచూకీ తెలుసుకొని వారి తల్లిదండ్రులకు అప్పగించాలనికోరారు. బాధితులతో మాట్లాడేటప్పుడు మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు.గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా ముద్దాయి లకు శిక్షలు పడేలా చర్యలుండాలి కేసులు వీగిపోకూడదు అని ఎస్ పి తెలిపారు.ఈ నేర సమీక్ష సమావేశం నకు అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజెవి భాస్కర రావు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్ సూర్య చంద్రరావు ,ఎస్.బిఇన్స్పెక్టర్ బి.అది ప్రసాద్ , ఏలూరు డీఎస్పీశ్రీనివాసరావు, నూజివీడు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, ఎస్సి ఎస్టీ డిఎస్పీ ఉమా మహేశ్వర రావు, ఎస్. ఇ .బి డిఎస్పీ ఎం.రమేష్ రెడ్డి, డి.సి.అర్.బి ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బా రావు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం - జనసేన పొత్తులో నరసాపురం ఎవరికి?
## కాపులు ఈ ఎన్నికల్లో ఒక్కటవుతారా?







**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** త్వరలో అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడిగా పోటీ చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి. జనవరి నెలలో అభ్యర్థులను ప్రకటిస్తామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎంతో చరిత్ర కలిగిన నర్సాపురం అసెంబ్లీ టికెట్టు తెలుగు దేశానికి వస్తుందా,జనసేనకు వస్తుందాఅనేచర్చ ఎక్కువగా సాగుతుంది.గడచిన ఎన్నికలలో జనసేన నుండి పోటీ చేసిన బొమ్మిడినాయకర్‌స్వల్పఓట్లతేడాతో ఓటమిపాల య్యారు. ఆ ఎన్నికలలో కాపు సామాజిక వర్గం దాదాపు జనసేన వైపు ఉన్నప్పటికీ నాయకర్ ఓటమి పాలవ్వడం దురదృష్టం అని ఆ పార్టీలోని కొంతమంది అంటున్నారు. ఈసారి జనసేనకు టికెట్ ఇస్తే కాపు సామాజిక వర్గం గతంలో చేసినట్లు ఎన్నికలలో జనసేనకు పనిచేస్తారా అనే చర్చ జోరుగా సాగుతుంది.నాయకర్ జనసేన రాష్ట్ర కమిటీలో కీలకంగావ్యవహరిస్తున్నారు.ఈసారి తప్పకుండా తమ నాయకుడికి టికెట్ ఇస్తారని ఆయన అనుచరులు చెప్తున్నారు. తెలుగుదేశం పార్టీ నుండి మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. ఎన్నోసార్లు మీడియాతో మాట్లాడిన సుబ్బారాయుడు రాబోయే ఎన్నికలలో తాను కచ్చితంగా పోటీ చేస్తానని చెప్పారు.దీనిలో భాగంగా మెగాస్టార్ చిరంజీవి ద్వారా ఆయనప్రయత్నాలుఎక్కువగా చేస్తున్నట్లు సమాచారం.1989నుండి2009వరకుకొత్తపల్లి సుబ్బా రాయుడుప్రాతినిధ్యం వహించారు. చిరంజీవి ప్రజారాజ్యం ఏర్పాటుతో ఆపార్టీలోచేరి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 20 ఏళ్ల తిరుగులేకుండా మంత్రి గా,ఎమ్మెల్యేగా,ఎంపీగా కొనసాగిన సుబ్బారాయుడు ప్రజారాజ్యంలో చేరడంతో ఆయనరాజకీయ జీవితంవెనక్కివెళ్ళిపోయిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.అనంతరం 2012లో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్‌పార్టీనుండిగెలిచినప్పటికీ తెలుగుదేశాన్ని వీడటం వల్ల కొత్తపల్లి భవితవ్యం మారిపోయిందని అందరూ అంటుంటారు. మరి ఈసారి సీటు లభిస్తుందో లేదో వేచి చూడాలి. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందిన బండారు మాధవ నాయుడు తన ఐదేళ్ల కాలంలో సుమారు 1200 కోట్లు నియోజకవర్గానికి తీసుకువచ్చి అభివృద్ధి చేశారు. 2019 ఎన్నికల్లో అదే పార్టీ నుండి పోటీ చేసి మూడవ స్థానంలోకి వెళ్లిపోయారు. అనంతరం పార్టీ ఇన్చార్జి బాధ్యతల నుండి అధిష్టానంతొలగించిపొత్తూరిరామరాజును నియమించిం ది.మాధవ నాయుడు దివంగత మాజీ మంత్రి కృష్ణంరాజు అనుచరుడు. ఈయనకు ప్రభాస్ అండగా ఉన్నాడని, ఏది ఏమైనాతెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రాబోయే ఎన్నికలలో మాధవ నాయుడు పోటీ చేస్తారని ఆయన అనుచరులు చెప్తున్నారు. ప్రభాస్ హామీ ఇవ్వడంతో మాధవ నాయుడు ఎమ్మెల్యేగా ఉన్నసమయంలోఉపయోగించిన కార్యాల యాన్ని మెరుగులు దిద్దుతున్నారు. ఇక నియోజకవర్గంలో హాట్‌టాపిక్‌గా మారినవ్యక్తి కొవ్వలియతిరాజా రామ్మోహన్ నాయుడు. మాధవ నాయుడిని ఇన్చార్జిగా తొలగించిన అనంతరంపొత్తూరిరామరాజు, రామ్మోహన్ నాయుడులను చంద్రబాబు పిలిపించిపార్టీబాధ్యతలు మీరిద్దరూ కలిపి మోయాలని,రామ్మోహన్ నాయుడు వృత్తిరీత్యా అమెరికా లో ఉండటం వల్ల రామరాజు ఇన్చార్జిగా కొనసాగుతారని, పార్టీ తరఫున రామ్మోహన్ నాయుడు అసెంబ్లీకి పోటీ చేస్తారని చంద్రబాబు చెప్పినట్లు నాయుడు అభిమానలు చెప్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రామరాజుకు సముచిత స్థానం కల్పిస్తామని చంద్రబాబు చెప్పినట్లు తెలిసింది.2014లో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం తరఫున పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో రామ్మోహన్ నాయుడు తన సోదరి రత్నమా లను పోటీలో దించి విజయం సాధించారు.అనంతరంజరిగినఅసెంబ్లీ ఎన్నికల్లోబండారు మాధవ నాయుడు ఎమ్మెల్యేగా గెలుపొందారు.రామ్మోహన్ నాయుడు కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటుచేసి ఎన్నో సేవా కార్యక్రమాలకు కేంద్రబిందువుగామారారు. నియోజక వర్గంలో విద్య, వైద్యం ఇతర ఏ అవసరాలు ఉన్నప్పటికీ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నారు. ప్రమాదాలు, అనుకోను సంఘటనలో ఇబ్బందులు పడుతున్న వారికి నేనున్నానంటూరామ్మోహన్ నాయుడు ఆదుకుంటున్నారు. సుమారు కోటి రూపాయలు వ్యయంతో రామాలయాన్ని ఆధునికరించారు. సుమారు కోటి 50 లక్షలుతో తెలగా కళ్యాణమండపాన్నిఆధునికరించిఇటీవల ప్రారంభించారు. ఆయనకు లోకేష్‌అండదండలుఎక్కువగాఉన్నట్లు చెబుతు న్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో రామ్మోహన్ నాయుడుకు టికెట్ ఇస్తామని వెంటనే అమెరికా నుండి నర్సాపురం వచ్చేయాలని పార్టీఆదేశించినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. దీనిలో భాగంగా ఈనెల 25న ఆయన నరసాపురం మకాం మార్చేస్తున్నట్లు ఆయన అనుచరులు చెప్తున్నారు. ఇప్పటివరకు అమెరికాలో ఉంటున్నప్పటికీ ప్రతి నెల నరసాపురం వచ్చి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలవడం, ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న పొత్తూరి రామరాజు తో కలిసి పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటారు. ఇదిలా ఉండగా తెలుగుదేశం జనసేన వైయస్సార్ పార్టీలలో కాపు%జ% సామాజిక వర్గానికి చెందిన ఎవరూ కూడా కీలక బాధ్యతలలో లేకపోవడం ఆ సామాజిక వర్గ ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది. వైఎస్ఆర్ పార్టీ నాయకుడిగా ముదునూరి ప్రసాదరాజు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా పొత్తూరి రామరాజు, జనసేన ఇంచార్జిగా బొమ్మిడి నాయకర్ కొనసాగుతూ ఉండటం తో ఈసారి ఏది ఏమైనా కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పట్టుదలతో ఉన్నారు. నియోజకవర్గంలో 50 వేల పైన ఓట్లు ఉన్నప్పటికీ మా సామాజిక వర్గానికి చెందిన వారెవరూ ప్రధాన పార్టీలలో ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కనీసంతాసిల్దార్,పోలీస్ అధికారి ఇతర ఏ అధికారులకు ఫోన్ చేయాలన్నా మా సామాజిక వర్గంలో ఎవరూ లేరు అనే విషయం కాపులను కలవరపెడుతోంది. అసెంబ్లీ టికెట్‌ఆశిస్తున్న కొత్తపల్లి సుబ్బారాయుడు, బండారు మాధవ నాయుడు, కొవ్వలి రామ్మోహన్ నాయుడు ముగ్గురి లో ఎవరో ఒకరు పోటీ చేస్తే తప్పక విజయం సాధిస్తామని ఆ సామాజిక వర్గానికి చెందినవారు దీ మా వ్యక్తం చేస్తున్నారు. ఎవరికి వారు పట్టుదలకు పోతే కాపులకు రాజకీయ భవిష్యత్తు ఉండదని వారే అంటున్నారు. పార్టీలకతీతంగా కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని గెలిపించుకోవటమే మా ముందున్న సవాల్ అని నియోజకవర్గ కాపు సంఘం నాయకుడు ఒకరు తెలిపారు.ఈ నేపథ్యంలో పొత్తులో భాగంగా జనసేన కు సీటు లభిస్తుందా, తెలుగుదేశానికి లభిస్తుందా వేచి చూడాలి.

## నరసాపురంలో బిక్షాటన చేసిన అంగన్వాడీలు



**నర్సాపురం, మేజర్ న్యూస్ :**రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపడుతున్న సమ్మె ఎనిమిదో రోజు చేరుకున్నది. దీనిలో భాగంగా మంగళవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పట్టణంలో బిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు.పట్టణంలో వ్యక్తులు నుండి వ్యాపారం నుండి షాప్ షాప్ కు తిరుగుతూ భిక్షాటన చేపట్టారు.మా న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి మమ్మల్ని బిక్షం ఎత్తుకునే విధంగా చేసిన ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూఅంగన్వాడి ఉద్యోగులు గత ఎనిమిది రోజులనుంచివాళ్లన్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని సమ్మె బాట పట్టడం జరిగిందన్నారు. ఈ సమ్మెనులో పాల్గొన్నా అంగన్ వాడీ ల తో ప్రభుత్వం చర్చించి అంగన్వాడి న్యాయమైన కోరికలను పరిష్కరించ పోగా అంగన్వాడి కేంద్రాల్లో తాళాలు పగలగొట్టే కార్యక్రమం చేపట్టిందన్నారు. గత ప్రతిపక్ష నాయకులుగా ప్రస్తుత ముఖ్యమంత్రి అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా జీతం ఇస్తానని వారి న్యాయమైన కోరికలు పరిష్కరిస్తానని ఇచ్చిన మాట తప్పి అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు.తక్షణ అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా జీతం గ్రాడ్యుయేట్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడీ పిల్లలకు అందించే మెనూ పెంచాలని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు జై శ్రీ లక్ష్మీ, రజిని,నిర్మలకుమారి, జి రాజేశ్వరి,జి వెంకటలక్ష్మి, జి. విజయలక్ష్మి, బి నాగలక్ష్మి,ప్రేమకుమారి,రాజేశ్వరి రత్నకుమారి,ఏ నీలిమ కృష్ణవేణి ,సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నడ రాము తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం వివరాల లిస్టులు ప్రదర్శన



**కుక్కునూరు.మేజర్‌న్యూస్:** మిచౌంగ్ తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటల ఎన్యూమరేషన్ లిస్టలు మండలం లోని ప్రతి సచివాలయంలో మరియు రైతు భరోసా కేంద్రం నందు సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించడమైనదని మండలం లోని పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతు పేరు వారి పూర్తి వివరాలు తో సహా ఈ జాబితాలను ఉంచడం జరిగినది. వీటిపై ఏమైనా అభ్యంతరాలు కానీ, తప్పులు కానీ ఏమైనా ఉంటే వెంటనే సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించగలరని . మండల వ్యవసాయ అధికారి బాలాజీ ఒక ప్రకటనలో తెలియజేశారు

## సార్వత్రిక ఎన్నికలకు సర్వ సన్నద్ధంగా ఉండాలి

**నోడల్ అధికారులకు**
**దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్**




**భీమవరం,మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి సంయుక్తంగా ఎన్నికల విధులకు నియమించిన 22 మంది జిల్లా నోడల్ అధికారులతో రానున్న ఎన్నికలలో చేపట్టవలసిన పనులపై క్షుణ్ణంగా అంశాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో పొరపాట్లకు తావులేని విధంగా అధికారులు అప్రమత్తతతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పొరపాటు అనే పదానికి తావు ఉండదని, చర్యలు తప్పకుండా ఉంటాయనే విషయం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. విధి నిర్వహణలో సందేహాలను, సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులదృష్టి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. చివరి వరకు వేచివుండే ధోరణి ఎన్నికలలో చర్యలకు దారితీస్తుందనే విషయాన్ని గుర్తించుకోవాలని హెచ్చరించారు. ఎన్నికలలో స్వీప్ యాక్టివిటీ ఎంతో కీలకమైనదని, అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత నోడల్ అధికారి కే సిహెచ్ అప్పారావును ఆదేశించారు. లా అండ్ ఆర్డర్, మ్యాన్ పవర్, ఈవీఎం, ట్రాన్స్పోర్ట్, ట్రైనింగ్, మెటీరియల్ మేనేజ్మెంట్లు, ఎంసిసి, ఎం ఎం సి టీంలు ఏర్పాటు, ఎన్నికల వ్యయం మానిటరింగ్, బ్యాలెట్ పేపర్, డమ్మీ బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్ లైన్ అండ్ కంప్లైంట్స్, కమ్యూనికేషన్ ప్లాన్, పోలింగ్ పర్సనల్ వెల్ఫేర్, పిడబ్ల్యుడి ఓటర్స్, వెబ్ కాస్టింగ్, అబ్జర్వర్లు, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, ఈ- రోల్ అండ్ గ్రీవెన్స్, రిపోర్ట్స్ అండ్ సర్కులర్స్, తదితర పనుల నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులకు వారు నిర్వహించాల్సిన విధులపై కలెక్టర్ విపులంగా వివరించారు.

ఈ సమావేశంలో నోడల్ అధికారుల నియమితులైన వివిధశాఖలజిల్లాఅధికారులు బి.శ్రీమన్నారా యణ రెడ్డి, కెసిహెచ్ అప్పారావు, ఆర్ వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, ఉమామహేశ్వరరావు, కేసిహెచ్ రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, టి.నాగేశ్వరరావు, జెడ్.వెంక టేశ్వరరావు, టి.శివరామ ప్రసాద్, ఏన్.సరోజ, లోకేశ్వరరావు, వైసిహెచ్ అప్పారావు, ఎన్నికల తహాసిల్దార్ వైదుర్గాకిషోర్, డిటి ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా "బొద్దాని'



**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ ఆథార్టీ చైర్మన్ గా ఏలూరు సిటీ వైఎస్సార్ సిపి అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్‌ని నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.వైసిపి పార్టీకోసం తొలినాటి నుంచి జెండా మోసిన కార్యకర్తగా, నాయకునిగా బొద్దాని శ్రీనివాస్ సుపరిచితులు కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండి, ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తొలినాళ్లలో మేయర్ పదవి ఆశించారు.కుమార్తె బొద్దాని అఖిలకు సైతం ఏలూరు స్మార్ట్ సిటీ చైర్పర్సన్‌గా పదవి ఇచ్చినా ఆ తర్వాత ప్రభుత్వం సాంకేతిక కారణాలతో ఉపసంహరించుకుంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ, తాజాగా ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా బొద్దాని శ్రీనివాస్‌ని నియమిస్తూ ఉత్తర్వులు వెలువ డటంతో ఆయన అనుచరుల్లో ఉత్సాహం నెలకొంది..ఎన్ని పదవులు చేజారిన, పార్టీ కార్యక్రమాల్లో మాత్రం ఎంతో క్రమశిక్షణ, నిబద్ధతతో పాల్గొన్న నాయకునిగా బొద్దానికి పార్టీలో గుర్తింపు,గౌరవం లభించింది.

## ఆట సామాగ్రి పంపిణీ చేసిన చైర్ పర్సన్




**నరసాపురం,మేజర్‌న్యూస్:** మున్సిపల్టీ పరిధిలో 7వ సచివాలయం 14,15వార్డులు15వ సచివాలయం 30,31 వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ 30వ వార్డు కౌన్సిలర్ అడిదెల విజయ శ్యామల 31వ వార్డు బల్ల తాతజి,28వ వార్డు ఇంచార్జి కోఆప్టేడ్ మెంబర్ వైకెయస్ చేతుల మీదుగా ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ చేశారు.మంగళవారం జరిగినఈకార్యక్రమంలోవాలీబాల్, బాస్కెట్బాల్, క్రికెట్ కిట్టులను,యువతకు అందించారు.ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర యువతకు మంచి కార్యక్రమాన్ని చెడు వ్యసనాలు లోను కాకుండా మంచి ఆరోగ్యము మానసిక ఉల్లాసము ఆలోచన శక్తికలుగుతాయనిఅన్నారుఈకార్యక్రమంలో సచివాలయ సిబంది ఇతర నాయకులు పాల్గొన్నారు.

## భాష్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు




**పెనుగొండ,మేజర్‌న్యూస్:**స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులంతా జీసస్ పుట్టుకను తెలియజేసే పశువులపాకనునిర్మించి, ప్రార్థనలునిర్వహించి, ఆలాపనలు చేశారు. జీసస్ పుట్టుకని తెలుపు కథనాలతో ఆడి-పాడి అలరించారు.శాంతాక్లాజ్ వేషధారణలోని చిన్నారులు భాష్యం వారి క్రిస్మస్ చిరుకానుకనువిద్యార్థులందరికీ అందజేశారు.ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకట అప్పారావు మాట్లాడుతూ జీసస్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, శాంతియుతంగా పరోపకార తత్వాన్ని కలిగి ఉండి, హాని కలిగించిన వారిని సైతం గుండెలకు హత్తుకునే ఉన్నతుడిగా జీసస్ చరిత్ర నిలిచిందని, ప్రపంచంలోని ప్రజలలో శాంతి, సౌభ్రాతృత్వం పెంచడమే ఈ క్రిస్మస్ పండుగ అంతరార్థమని, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశం-ఒక మతాన్ని ఇంకొకరు గౌరవించుకుంటూ, అన్నదమ్ముల వలె మెలగాలని, ఏ మతమైనా పరోపకారమే పరమధర్మం అని బోధిస్తుందని, ప్రతి మనిషిలోను భగవంతుడు ఉంటాడని,మనం చేసేగొప్పపనులే మనల్ని దేవున్ని చేస్తాయని అంటూ,అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్.ఏ.శ్రీమన్నారాయణ ,చాంప్స్ ఇంచార్జ్ శ్రీమతి.రాణిరోజాజీ,ఉపాధ్యాయ-ఉపాధ్యాయేతరసిబ్బంది పాల్గొన్నారు.

## దర్భగూడెంలో తపన ఫౌండేషన్వే ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు తపన ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినంద నీయమని దర్భగూడెం సర్పంచ్ సున్నం ఉషారాణి అన్నారు. మంగళవారం జిలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఉషారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉషా రాణి మాట్లాడుతూ కుట్టు శిక్షణ పొందడం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఏర్పడుతుందని అని, తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి చౌదరి సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నత స్థాయికి ఎదిగి తన వంతు సమాజానికి సేవ చేయాలనే ఆలోచనతో 2008 నుండి తపన ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించటం సామాన్య విషయం కాదన్నారు. మూడు నెలల పాటు నిర్వహించే ఈ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఎంపిటిసి కంచర్ల సుధారాణి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పులగం సుబ్బారెడ్డి, కంచర్ల పాండురంగారావు, అలవాల గంగిరెడ్డి, సున్నం సురేష్ తోపాటు తపన ప్రతినిధులు లక్ష్మణరావు, బాలాజీ, సాయి సింగ్ తివారి ,మధు శివ గణేష్ పాల్గొన్నారు.



# రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు

## ఎంపీపీ మైలబత్తుల సోనీ

**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:** రైతులకు సబ్సిడీతో రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలను అందజేస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మైలబత్తుల సోనీ అన్నారు. మంగళవారంమండలంలోని చి ట్టవరంలో విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ తాడి లక్ష్మణరావు అధ్యక్షతనసమావేశం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమారి మాట్లాడుతూ నర్సాపురం మండలంలో 12.04 హెక్టార్లకు గాను 119 క్వాంటాలు, మొగల్తూరు మండలంలో 63 హెక్టార్లకు గాను 62.7క్వింటాళ్లు, ఎలమంచిలి మండలంలో 8.03 హెక్టార్లకు 79.4 క్వింటాళ్లు మొత్తం మూడు మండలాలకు 261.1 క్వింటాళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి సభ్యులు బొక్క రాధాకృష్ణ, ఆత్మ చైర్మన్కడలి రాంబాబు, సంఘాన్ని వడ్డికాసులు, కోళ్ల శ్రీనివాస్, మురళి, నరసింహారావు కూడుపూడి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# ఐరన్ రాక్స్ పంపిణీ



పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక జి వి ఎస్ వి ఆర్ యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల కు తిల్లపూడి వాస్తవ్యులు ప్రముఖ పారిశ్రామికవేత్త. యూకే సి అవార్డు కమిటీ చైర్పర్సన్ కామిశెట్టి అయ్యప్ప నాయుడు సౌజన్యంతో లైబ్రరీ బుక్స్. వంట పాత్రలు పెట్టుకొనుటకు మూడు ఐరన్ ఐరన్ రాక్స్ బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ 2 ఆర్ ఎన్ వి ఎస్ జి శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం అవసరమనీ.. పాఠశాలలో ఆధునిక దేవాలయాలని. ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకునీ ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్. ఎం టి ఎస్ టీచర్ కాలగ శ్రీనివాస్. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసు క్రీస్తు ప్రేమ, దయ మార్గదర్శకం

## జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు – హైటీ కార్యక్రమం మంగళవారం స్థానిక విష్ణు కాలేజీ మిని ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత విద్యార్థులు యేసయ్యను స్తుతిస్తూ పాడిన ప్రార్థన గీతాలు, నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాస్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి క్రిస్మస్ కేకును కట్ చేశారు. పాస్టర్లు, జిల్లా కలెక్టర్ పరస్పరం కేకును అందిపుచ్చుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాటాడుతూ ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, అనురాగాలు, ప్రజల మునగడ, జీవన శైలిని మార్చేశాయని చెప్పారు. క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. ప్రజల కొరకు ఆయన ప్రాణత్యాగం చేశారని, ప్రపంచ దేశాలన్నీ ఆయనను అనుకరిస్తున్నాయన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మానవుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా తోడ్పాటు నందించాలన్నారు. ఆయన మార్గంలో క్రైస్తవ సంస్థలు ఎన్నో ఉచితంగా విద్యా, వైద్య, సామాజిక సేవలు అందిస్తున్నాయని వివరించారు. కుల, వర్గ భేదాలు లేకుండా క్రైస్తవులు మెలగడం సంతోషదాయకమన్నారు. క్రిస్మస్ వేడుకలను ప్రపంచమంతా జరుపుకుంటాయని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, త్యాగాలకు ప్రతీకగా ఏసుక్రీస్తు నిలిచారని భీమవరం ఆర్డీఓ కె.శ్రీనివాసులు రాజు అన్నారు. ఆయన బోధనలు అనుసరణీయమన్నారు. అందరిలో శాంతి సమాధానం నెలకొల్పేందుకు ఏసుక్రీస్తు భూమిపై అవతరించారని పాస్టర్ రెవరెండ్ ప్రతాప్ అన్నారు. తదుపరి క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఎస్.కృపావరం, భీమవరం ఆర్డీఓ కె.శ్రీనివాసులు రాజు, మునిసిపల్ కమీషనర్, 15 పాయింట్స్ మెంబర్ వి.ఎస్.వర ప్రసాద్, క్రిష్టియన్ కార్పోరేషన్ మెంబర్లు పి.అనిత, నళిని, రెవరెండ్ ప్రతాప్, రెవరెండ్ ఎ.దేవిడ్‌రాజు, స్వర్ణలత,పాల్గొన్నారు.

# కొత్త భూ హక్కు చట్టం రద్దు చేయాలి




భీమడోలు, మేజర్‌న్యూస్ : స్థిరాస్తులు వ్యవహారంలో వివాదాలు ఏర్పడినప్పుడు వాటి పరిష్కారాన్ని సివిల్ కోర్టులో పరిధి నుంచి తప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ట్రిబ్యునల్ కు అధికారం అప్పగించేందుకు ఏర్పాటు చేసిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని భీమడోలు బార్ అసోసియేషన్ కోరింది. దీనిని వ్యతిరేకిస్తూ భార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం భీమడోలు కోర్టు ఆవరణలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, లోపభూయిష్టమైన భూ హక్కు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయటం వల్ల సన్న ,చిన్న కారు, దళిత, బడుగు వర్గాలకు నష్టం జరుగుతుందని ఆరోపించారు కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు కాలి నాగేశ్వరరావు ,బి రాంబాబు నాయకత్వం వహించారు.

# లోకేష్ యువగళంతో రాష్ట్ర ప్రజలలో మార్పు మొదలు



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజలందరిలో మార్పు మొదలైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా పూర్తఅయిందని ఆమె అన్నారు. పాదయాత్రలో లోకేష్ ప్రతి సమస్యను విన్నారని, యువగళం పాదయాత్రతో రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం తప్పనిసరిగా అధికారంలోకి వస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి నారా చంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు చేపడతారని ఆమె తెలిపారు. లోకేష్ చేసిన పాదయాత్రలో తాను కూడా పాల్గొని నియోజకవర్గ స్థితిగతులను, మహిళల రక్షణ కోసం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయనకు తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వైసిపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిలో విఫలం చెందిందని అన్నారు. సంక్షేమాల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేకూరుతుందని మేఘలాదేవి పేర్కొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి



**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం,బోగోలు గ్రామంలోవిద్యుదాఘాతంతో షిఫ్ట్ ఆపరేటర్ ఎస్.కిషోర్ (35) మృతిచెందాడు. పంచనామా నిమిత్తం ఏలూరు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .

# దివ్యాంగులు ప్రత్యేక హక్కులు సద్వినియోగం చేసుకోవాలి



**ఏలూరు, మేజర్ న్యూస్:** దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక హక్కులను కల్పించిందని, వాటిని తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని వట్లూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ కె .భారతి చెప్పారు. ఏలూరు దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు మంగళవారం వట్లూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ లో 2016 దివ్యాంగుల హక్కుల చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మాట్లాడాతు జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్వహించు కార్యక్రమాల గురించి, ఈ కేంద్రం అందించే సేవలైన కృత్రిమ అవయవాలు అమర్చడం, ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ తదితరుల గురించి వివరించడం జరిగింది. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం కో–ఒర్డినటర్ డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగులు 21 రకాలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల హక్కులు, బాధ్యతలు వివరించారు. వారిని అవహేళన చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు, కేంద్రం ద్వార దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు , ఫిజియో థెరపీ , స్పీచ్ థెరపీ అందించడంతోపాటు కేంద్రంలో యూ. డి. ఐ.డి. సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇతర వివరాల కోసం 08812 -249297, 7386565469 లో దివ్యాంగులు సంప్రదించాల న్నారు.

# ప్రతి వైద్య పథకాన్ని తెలుసుకుని వినియోగించుకోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేశ్వర రావు



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల చింతపర్రు సచివాలయం వద్ద క్రమ సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్పయాత్ర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైద్య ఆరోగ్య పథకాలను ప్రతిఒక్కరు తెలుసు కొని వినియోగించుకోవాలని తెలిపారుఈ పథకంలో ముఖ్యమైనవి ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం ఈ పథకం ద్వారా ఐదు లక్షల వైద్య సహాయంపొందవచ్చని దీనికి సంబంధించిన అబాకార్డులను వాలంటీర్లు చేత ఈ కేవైసీ చేయించుకుని లబ్ధి పొందాలని తెలిపారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీ కి 5000 రూపాయలు అకౌంట్ ద్వారా లబ్ధి చేకూరుతుందని. జనని సురక్ష యోజన పథకం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం పొందిన వారికి వెయ్యి రూపాయలు అకౌంట్ లో వేయడం జరుగుతుందని. ప్రస్వానంతరం జననీ శిశు సురక్ష కార్యక్రమం ద్వారా భోజన ఖర్చులు నిమిత్తం 300 రూపాయలు ఇస్తారని. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రమాదకర లక్షణాలు గల 7వ నెల నుంచి 9 వ నెల గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత రవాణా. ఉచిత పరీక్షలు. ఉచిత మందులు. ఉచిత రక్త సరఫరా. ఉచిత పోషకాహారం మొదలగు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలోనూ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ద్వారా ఎంఎల్‌హెచ్ పీల ద్వారా అన్ని రకాల వైద్య సేవలు 14 రకాల వైద్య పరీక్షలు. 105 రకాలు మందులు అందిస్తారని. రాష్ట్రీయ బాల స్వచ్ఛ కార్యక్రమం ద్వారా 18 సంవత్సరాలలోపు పిల్లలకు పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించి వారికి శాస్త్ర చికిత్సలు చేయించడం వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ .బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉన్నమట్ల కపర్ది పాలకొల్లు అసెంబ్లీ కన్వీనర్ఎర్రంశెట్టి పద్మారావు. దొంగ నరసింహ కుమార్‌పట మట శ్రీనివాసరావు. గూడవల్లి వాసుదేవ్. కూర్మా మురళి. ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి సూర్య శేకర్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాలహరిబాబు. సెక్రెటరీ మహమ్మద్ సులేమాన్. సూపర్వైజర్ జి ఉదయ్ చందర్. కే సతీష్ .ఎంఎల్‌హెచ్ పి కృష్ణవేణి. ఏఎన్ఎం అనిత. హెల్త్ అసిస్టెంట్తారకసత్య. సురేష్. ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# బిక్షాటనతో అంగన్వాడీల నిరసన



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు మండలంలో చేపట్టిన అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో 9వ రోజుకు చేరింది. శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు సందర్శించి ప్రసంగించారు.

అనంతరం అంగన్వాడీలో తమ సమస్యలను ప్రజలకు వివరిస్తూ బిక్షా టన కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమానికి అంగనవాడి యూనియన్ నాయకులు స్వర్ణ కుమారి ,చల్లామణి నాయకత్వం వహించారు.

# అబ్బిరాజుపాలెంలో గడపగడపకులో గోపి పర్యటన



**యలమంచిలి, మేజర్‌న్యూస్:** మండలం లో అబ్బిరాజుపాలెం గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లో భాగంగా పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు పాల్గొన్నారు, ఆయన ప్రతి ఇంటికి తిరిగి ప్రజల బాగోగులను తెలుసుకున్నారు, ఎక్కడైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని, ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ అభివృద్ధి పథకాలు అందకపోతే తెలియ చేయాలనే కోరారు, కార్యక్రమంలో వైసిపి నాయకులు

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ .గవర్నమెంట్ హాస్పిటల్ బోర్డ్ మెంబర్ చెన్ను విజయ్ , యునైటెడ్ కాపు జిల్లా సెక్రెటరీ ఉనికేల శ్రీను యలమంచిలి ఛాంబర్ అధ్యక్షులు వల్లభ నరసింహారావు జెసిఎస్ కన్వీనర్ ఓదూరి భాస్కర రావు , గ్రామ సర్పంచ్ కమిశెట్టి సాయిబాబు , ఎంపీటీసీ సిరిగినీడి లక్ష్మీ సునీత దొరబాబు , గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గాడి దుర్గాప్రసాద్ ,మాజీ ఎంపీటీసీ సిరిగినీడి రామకృష్ణ , జిల్లా మెంబెర్ బోనం బుల్లి వెంకన్న మంద హరి సిరిగినీడి నాగభూషణం , అడబాల మునీశ్వరరావు ొప్పప్పుల శివాజీ , ఆచంట శ్రీను పోపుప్పాల వాసు , సిరిగినీడి సుబ్రహ్మణ్యం గారు పంతం బలం పరమేశ్వరావు , సిరిగినీడి వెంకటరామారావు , సిరిగినిడి మురళి కృష్ణ ,బొరుసురామారావు బోరుసు రామచంద్రరావు , సిరిగినీడి లక్ష్మణరావు , సిరిగినీడి రాముడు, నామన సత్తిబాబు , వసూకూరి గంగాధర్ రావు ,తాళ్ల శ్రీనివాస్ రావుగొల్ల తాతారావు పొప్పుల శివాజీ,బొరుసు శ్రీనివాస్, బొరుసు చిట్టిబాబు పంతం బాల పరమేశ్వర రావు, ఓదూరి శ్రీనివాస్ , యానాబత్తుల శాంతారావు గారు జవ్వది పెద్ద కాపు , తాడి కాంతారావు , కొంబాట్లు వెంకటేశ్వర్లు , యలమంచిలి మండలం గ్రామ సర్పచులు పాలంకి శ్రీను ,కౌరు గోపి , జి. మహేష్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల బిక్షాటన



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** మంగళవారం సమ్మె ఎనిమిదవ రోజుకు చేరు కోవటంతో అంగన్వాడీలు బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. శిబిరం వద్దకు వచ్చిన సిఐటియు పెను గొండ మండల అధ్యక్షుడు నాగిశెట్టి గంగారావు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా పెనుమంత్ర సీడీపీఓ కారుపై వచ్చి సెంటర్ల లో స్టాకు దింపాలని తాళాలు ఇవ్వాలని పెనుగొండ మండల అంగన్వాడీ లను ఫోన్లలో వేధిస్తున్నారని అన్నారు. అంగన్వాడి సెంటర్ల వద్దకు వెళ్లి తాళం పగలగొట్టే సందర్భంలో లబ్ధిదారులు అడ్డుకుంటున్నారని వాపోతున్నారని అన్నారు.రాని తాళాన్ని రంపపు బ్లేడుతో వాలంటీర్ల సహకారంతో కోయించి వేసి సెంటర్లు స్వాధీన పరుచుకుంటున్నారు. డ్వాక్రా మహిళలతో, మధ్యాహ్న భోజన పథక కార్మికులతో వంటలు చేసి లబ్ధిదారులకు వండి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. లబ్ధిదారుల నుండి స్పందన లేక పిల్లలు ఎవరూ రాక పోవడంతో వెనుతిరిగి వెళ్తున్నారు. అంగన్వాడీల సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం విచ్ఛిన్నం చేయాలని చూస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. అంగన్వాడీ ల న్యాయమైన కోరికలను ప్రభుత్వం తక్షణం నెరవేర్చాలని, చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడిలుతో పాటు ఎస్ .వెంకటేశ్వరరావు మాదాసు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెట్టిన పథకాల సేవలను వినియోగించుకోవాలని పొలసానిపల్లి. గ్రామ సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన. కోరారు. పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిటిసి.ఎ. దేవి నాగేంద్ర ప్రసాద్ తో పాటు పాల్గొన్న సర్పంచి ఆయుష్మాన్ భారత్ ,ఆరోగ్యశ్రీ నూతన కార్డులు అంశాల గురించి వివరించారు. అవగాహన కల్పించారు. సేవలు వినియోగించుకునే తీరుతెన్నులు గురించి తెలియజేశారు. ఆ తర్వాత ఆయుష్మాన్ భారత్ ,ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు వాటి పంపిణీ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం వారు రెండవ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఎ.పి .కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని చేపట్టారు .ఇంటింటికి వెళ్లారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న పలు పథకాలు ,ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలు ,ఇతర అంశాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కోట శ్రీనివాసరావు తో పాటు గ్రామపంచాయతీ ,సచివాలయ సిబ్బంద పాల్గొన్నారు.

# కళ్లకు గంతలతో న్యాయవాదుల నిరసన



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు మంగళవారం కూడా కొనసాగాయి.. ప్రజల ఆస్తులకు భద్రత లేని ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం ప్రదర్శనగా వెళ్ళి స్థానిక అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కు చెందిన సీనియర్ మహిళా న్యాయవాదులు ఓసూరి జ్యోతిమాంగళ్య, రాయసం రాధారాణి,కొప్పినీడి చిట్టిపద్మజ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల తీసుకు వచ్చిన భూహక్కు చట్టం ప్రజా వ్యతిరేకమైనదని తెలిపారు. అతి సంక్లిష్టమైన, సున్నితమైన భూ సమస్యల పరిష్కారం ప్రభుత్వం ఏర్పాటు చేసే ట్రిబ్యునళ్ళ వల్ల సాధ్యం కాదన్నారు. ఈ చట్టం వల్ల అనవసరమైన వివాదాలు సృష్టించబడ తాయన్నారు. అంతేకాకుండా నిజమైన భూ హక్కు దారులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని వారు తెలిపారు. భూ హక్కు వివాదాలను సివిల్ కోర్టుల పరిధినుండి తప్పించినట్లయితే రాజకీయ పలుకుబడి వల్ల ప్రజలు సరైన న్యాయాన్ని పొందలేరని వారు వివరించారు. అందువల్ల తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కొప్పర్తి శిరీష, కురెళ్ళ అనూష,అడబాల సుజాత, కంభాల స్వర్ణ,ఆర్.రజని, చల్లా దానయ్య నాయుడు, తంగెళ్ళ వెంకటేశ్వరరావు, కానూరి స్వామి నాయుడు, సరిపల్లి రామ సత్తెయ్య, ఎం.ఎస్.ఎస్.వి.రమణ,పోలిశెట్టి రఘురామారావు, పోలిశెట్టి సూరిబాబు, పోలిశెట్టి బాబ్జీ, పూరెళ్ళ శ్రీనివాస్ జె.సైమన్ విజయ్ కుమార్, ఆర్.జి.కుమార్, నారిన శ్రీనివాస్, దొంగ నరసింహరాజు, ఉల్లంపర్తి సత్యనారాయణ, కురెళ్ళ సోమశేఖర్, గోడి సత్యనారాయణ, కొత్తపల్లి రమేష్, బళ్ళ శ్రీహరి, బసవా నమఃశివాయ,చెన్నూరి వెంకటేశ్వరరావు, నెక్కంటి క్రాంతి కుమార్, ఇ.జె.దాసు,కోటిపల్లి శ్రీనివాస మూర్తి, కొప్పర్తి వెంకట్, రంపా పుల్లాజీ, దొంగ సుభాష్, చేగొండి గణేశ్వరావు,పిట్టా సుందరబాబు, అందే రాజా,కటికల ఏసుబాబు, కొమ్మూరి నారాయణ మూర్తి, కె.అమరేశ్వరరావు, మేడపాటి గంగాధర రెడ్డి, ముత్యాల వెంకట సుబ్బారావు,మల్లాడి నాగరాజు,కొల్లి సుందర మాణిక్యాలరావు, సోడదాసి శ్రీధర్ న్యాయవాది గుమస్తాల సంఘ నాయకులు కురెళ్ళ పాండు రంగారావు, చిందాడి నిరీక్షణ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుటేరులో గుర్రపు డెక్క కిక్కిసు తొలగించాలి

## – తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాస రావు





**కలిదిండి,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు కలిదిండి మండలం మధ్వానిగూడెం ఏలూరుపాడు మధ్యగల ఉప్పుటేరు వంతెన కానాల మధ్యపేరుకుపోయిన కికీసు గుర్రపు డెక్క తెప్పలను తీసి%శ్రీ% వంతెనను కాపాడాలని, భీమవరంలో డ్రైనేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో సూపర్డెంట్ ఎం సుధాకర్ ని కలసి అర్జీ ఇచ్చి చర్యలు తీసుకోవాలని కోరారు. సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల మీ చాంగ్ తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు. కొల్లేరు ప్రాంతం నుండి కిక్కిసు గుర్రపు డెక్క తెప్పలు ముకుమ్మడిగా వచ్చి వంతెన కానాలకు పేరుకుపోయి సుమారు 500 మీటర్ల వరకు మేట వేసిందని, దీనివలన వంతెనకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని వెంటనే డ్రైనేజీ శాఖ ఉన్నత అధికారులు స్పందించి గుర్రపు డెక్క కిక్కీసు తెప్పలను తొలగించి వంతెనను కాపాడాలని , నిత్యం ఈ వంతెన మీద వేలాది వాహనాల ద్వారా ఉమ్మడి కృష్ణ పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు రవాణా చేస్తారని త్వరతిగతిన డెక్కన్ తొలగిస్తే నీరు కూడా దిగువకు వెళుతుందని ఆయన తెలిపారు.

# గుండె పోటుతో హైదరాబాద్ డి.ఎస్.పి ఆకస్మిక మృతి



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** హైదరాబాద్ సిటీ పోలీస్ కంప్యూటర్ సెంటర్‌లో ఐటీ కోర్ లో డీస్పీగా పని చేస్తున్న చీటి నాగేంద్ర రావు మంగళవారం గుండె పోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆగిరిపల్లి మండల పరిధి నరసింగపాలెం డీఎస్పీ స్వగ్రామంలో మంగళవారం ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్రక్రియలు నిర్వహించారు. చీటి నాగేంద్ర రావు (తండ్రి వెంకటేశ్వర రావు)1970మే30వ తేదీనమండల పరిధి నరసింగపాలెంలో జన్మించి, హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో ఎంఎ చదివి,1998 సంవత్సరం లో సబ్ ఇన్స్పెక్టర్ గా పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధించి, కరీంనగర్ నక్సల్స్ ఏరియాలో ఉద్యోగం చేసి, 2010 సంవత్సరంలో ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది, 2023 వ సంవత్సరంలో డీస్పీగా పదోన్నతి పొందారు.

ప్రస్తుతం హైదరాబాద్‌లో సిటీలో పోలీస్ సర్వీస్‌లో మంచి పేరు తెచ్చుకునీ, ప్రజల మన్ననలు పొంది, జన బంధు స్వచ్ఛంద సంస్థ పేరుతో పలు సేవా కార్యక్రమములు డీస్పీ నాగేంద్ర రావు చేస్తున్నారు. ఆయనకు భార్య లక్ష్మి, ఒక పాప నిత్య శ్రీ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నత అధికారులు, గ్రామ ప్రజలు, అభిమానులు తదితరులు సందర్శించి, నివాళులర్పించారు.

# ప్రపంచ తెలుగుపండుగలో హీల్ విద్యార్థినీలకు పతకాలు



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధి తోటపల్లి గ్రామ శివారులో గల హీల్ ప్యారడైజ్ పాఠశాల విద్యార్థినీలకు గుంటూరు జిల్లా నంబూరు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఇటీవల్ల నిర్వహించిన ప్రపంచ తెలుగు బాలల పండుగ -2023 లో హీల్ స్కూల్ 4వ తరగతి విద్యార్థిని వై.శరణ్య సబ్ జూనియర్స్ విభాగంలో “తెలుగులోనే మాట్లాడటం” పోటీలో ప్రథమ స్థానం సాధించిందని హీల్ ప్రిన్సిపాల్ బి.సాయిబాబు తెలిపారు. అలాగే సీనియర్స్ విభాగంలో 8వ తరగతి విద్యార్థిని ఎన్. సాత్విక “లలిత గీతాలు, జానపద గీతాలు” విభాగంలో ప్రోత్సాహక బహుమతి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కోనేరు. సత్యప్రసాద్,సి.ఈ. ఓ. కూరపాటి అజయ్ కుమార్, ఉపాధ్యాయు రాలు జి.హేమలత తదితరులు పాల్గొని, విజేతలను అభినందించారు.